అడవి బిడ్డల ఆరాధ్య దైవం బిర్సా ముండా

● ట్రైకార్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రవికుమార్

బిర్సా ముండా జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న ట్రైకార్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రవికుమార్

సూర్యాపేట టౌన్, నవంబర్ 15: అడవి బిడ్డల ఆరాధ్య దైవం బిర్సా ముండా అని ట్రైకార్ డిప్యూటీ జనరల్ మేనేజర్ బి.రవికుమార్ అన్నారు. శుక్రవారం సూర్యాపేటలోని గిరినగర్ ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహంలో నిర్వహించిన గిరిజన పోరాట యోధుడు బిర్సా ముండా జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. 1875 నవంబరు 15న జార్ఖండ్ రాష్ట్రంలో జన్మించిన బిర్సా ముండా గిరిజన తెగ కోసం వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ ధర్తీ అభజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణలో 954 గిరిజన గ్రామ పంచాయతీలను ఎంపిక చేసి అన్ని వసతులు కల్పించి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో 17 గిరిజన గ్రామ పంచాయతీలను ఎంపిక చేశామని వెల్లడించారు. కార్యక్రమంలో డీటీడీవో కె.శంకర్, రిటైర్డ్ డీటీడీవో ఎల్.పాండునాయక్, ఏవో శాంతికుమార్, వార్డెన్లు బి.గిరిధర్‌రెడ్డి, కె.ఝాన్సీరాణి, కె.కవిత, జూనియర్ అసిస్టెంట్ ఎస్.శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది శివరాజు, నాగరాజు, సైదా, లింగ, సైదులు, దేవా తదితరులు ఉన్నారు.

మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ఫొటో మార్ఫింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

● బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, నవంబర్ 15: మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఫొటో మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం తుంగతుర్తిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో, మంత్రిగా ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి చేసిన వ్యక్తిపై ఇలాంటి పోస్ట్ పెట్టడం హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మట్టిపల్లి వెంకట్, బొంకూరి మల్లేష్, ఉప్పుల నాగమల్లు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మాలధారులు ఆర్టీసీ సేవలు వినియోగించుకోవాలి

● కోదాడ డిపో మేనేజర్ శ్రీహర్ష

అయ్యప్ప మాలధారుల అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న డిపో మేనేజర్ శ్రీహర్ష

కోదాడ రూరల్, నవంబర్ 15: అయ్యప్ప మాలధారులు ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకొని సురక్షితంగా, సుఖవంతంగా శబరియాత్ర పూర్తి చేసుకోవాలని కోదాడ ఆర్టీసీ డిపో మేనేజర్ డి.శ్రీహర్ష అన్నారు. కోదాడలోని హుజూర్‌నగర్ రోడ్డు ఫ్లైఓవర్ సమీపంలోని సన్నిదానం, అయ్యప్పస్వామి ఆలయంలో మాలధారులకు దాతల సహకారంతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని శబరియాత్రకు ఆర్టీసీ సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో దాత చల్లా శ్రీనివాస్, నిర్వాహకులు గాలి శ్రీనివాసనాయుడు, పట్టా నాగరాజు, రామారావుయాదవ్, మాలధారులు పాల్గొన్నారు.

కోదాడలో ప్రారంభమైన పశుసంపద గణన

కోదాడ సంతలో పశుసంపద గణనను పరిశీలిస్తున్న డాక్టర్ పెంటయ్య

కోదాడ రూరల్, నవంబర్ 15: ప్రతి ఐదేళ్లకు ఒకసారి నిర్వహించే అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని శుక్రవారం కోదాడ పట్టణంలో ప్రాంతీయ పశువైద్య శాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.పెంటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంట్లో ఆవులు, బర్రెలు, గొర్రెలు, మేకలు, కుక్కలు, పందులు, గుర్రాలు ఇలా మొత్తం 16 జాతులకు సంబంధించిన వాటి లెక్కను పక్కాగా సేకరించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారులు మధు, అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నేరేడుచర్ల, నవంబర్ 15: ఈ నెల 23న నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో నిర్వహించనున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కొండేటి మల్లయ్య కోరారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాగారం అంజయ్య, చింతలపాటి చిన్న శ్రీరాములు, మాచర్ల సైదులు, ఇంజమూరి మల్లయ్య, ఇంజమూరి వెంకటయ్య, పల్లెపంగ నాగరాజు, ఎడవల్లి చంద్ర య్య, ఎడవల్లి అరుణ్, కృష్ణయ్య, మధు, కాంత య్య, నర్సయ్య, మధు, చంద్రగిరి పాల్గొన్నారు.

ST.FRANCIS COLLEGE OF EDUCATION (B.Ed)
Jangam x Road,Gandhi Nagar(vi), Suryapet(Dist), Telangana-508213
Cell : 9666066514, 9246577853.
SPOT & MANAGEMENT SEATS ARE AVAILABLE
The Eligible Candidates may approach the college for admissions.
- CHAIRMAN / CORRESPONDENT

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777059

నాయకులు, కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

● పార్టీ హుజూర్‌నగర్ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి

గుడుగుంట్లపాలెం గ్రామంలో కామేశ్వరమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఒంటెద్దు నర్సింహారెడ్డి, నాయకులు

గరిడేపల్లి, నవంబర్ 15: నాయకులకు, కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. మండలంలోని కల్మల్‌చెరువు గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన బీఆర్ఎస్ నాయకుడు రాంసైదులు కుటుంబాన్ని శుక్రవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి రాంసైదులు ఎంతో కృషి చేశారని, ఆయన మరణం పార్టీకి తీరనిలోటన్నారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతరెడ్డి, సత్యనారాయణరెడ్డిల తల్లి శీలం మట్టమ్మ ఇటీవల మరణించగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకు ఆశీర్వాదం

పెన్‌పహాడ్: మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు సాయిరి రమేష్, మలిగిరెడ్డి మోహన్‌రెడ్డి వివాహం సందర్భంగా శుక్రవారం హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి వారి ఇళ్లకు వెళ్లి ఆశీర్వదించారు. ఆయా కార్యక్రమాల్లో హుజూర్‌నగర్ మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు డా కేఎల్ఎన్ రెడ్డి, హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్, మాజీ ఎంపీటీసీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, పేట శివారెడ్డి, వీరమల్ల సుందరయ్య, లంకెపల్లి నాగార్జున, దస్తగిరి, షేక్ హుస్సేన్, నాగశేఖర్, షేక్ లతీఫ్, బండ్ల వెంకటరెడ్డి, మూలగుండ్ల ప్రతాపరెడ్డి, పోతురాజు రాములు, కోటిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ యరెడ్ల సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ జయబాబు, మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, నియోజకవర్గ నాయకులు కేఎల్ రెడ్డి, నేరేడుచర్ల బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ అనంతుల శ్రీను, నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్, పల్లెపంగ నాగరాజు, మామిడి అంజయ్య, దంతాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బిట్టు నాగేశ్వర్‌రావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ మస్తాన్, చిటేపు నారాయణరెడ్డి, ధర్మారెడ్డి, మల్లిగిరెడ్డి జనార్దన్‌రెడ్డి, సాయిరి లక్ష్మయ్య, రాంబాబు, షేక్ షఫీ, సాయిరి చిన్న తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంజిరెడ్డికి పరామర్శ

పాలకవీడు : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి తల్లి కామేశ్వరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా.. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, హుజూర్‌నగర్ ఇన్‌చార్జ్ ఒంటెద్దు నర్సింహారెడ్డి శుక్రవారం గుడుగుంట్లపాలెం గ్రామంలో కామేశ్వరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంజిరెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రైతుల గోస పట్టని జిల్లా మంత్రులు

● బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ నాయకుడు పెరుమాళ్ల సతీశ్

పాలకవీడు, నవంబర్ 15: ఉమ్మడి నల్గొండ జిల్లా రైతాంగం ధాన్యం అమ్ముకోవడానికి గోసపడుతుంటే, జిల్లా మంత్రులు ఏ మాత్రం పట్టించుకోకుండా ఇతర రాష్ట్రాలలో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం బాధాకరమని బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ నాయకుడు పెరుమాళ్ల సతీశ్ శుక్రవారం సోషల్ మీడియా ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్లు సిండికేట్‌గా మారి తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని, మంత్రులు స్పందించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

కులగణనపై బీజేపీలో గందరగోళం

● బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు

సూర్యాపేట టౌన్, నవంబర్ 15: కులగణన విషయంలో బీజేపీలో గందరగోళ పరిస్థితి నెలకొందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. జిల్లా కేంద్రం సూర్యాపేటలోని ధర్మభిక్షం భవన్‌లో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబుతో కలిసి శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. కులగణన పట్ల బీజేపీకి చెందిన కేంద్ర మంత్రి బండి సంజయ్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ తదితరులు ఒక్కో విధంగా స్పందిస్తున్నారని అన్నారు. కులగణన జరిగితే సుమారు 56 శాతం ఎంపీ పదవులు బీసీల వశం అవుతాయని, దీంతో బీజేపీలో ఉన్న 99 శాతం మంది అగ్రవర్గాల వారికి నష్టం వాటిల్లుతుందనే ఉద్దేశంతోనే కులగణనపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు.

గ్రూప్-3 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

కోదాడ రూరల్, నవంబర్ 15: ఈ నెల 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు సంబంధించి కోదాడ డివిజన్ పరిధిలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్డీవో సూర్యానారాయణ శుక్రవారం తెలిపారు. 20 కేంద్రాల్లో 7,592 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రంలోకి చేరుకోవాలని సూచించారు. ఐదు రూట్లకు ఐదుగురు ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రేపు కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు

కోదాడ టౌన్, నవంబర్ 15: ఈ నెల 17వ తేదీన కోదాడ నియోజకవర్గంలోని ఆయా మండల కేంద్రాల్లో కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు హడాక్ కమిటీ చైర్మన్ భూలోకరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనం తగిరిలో ఉదయం 8 గంటలకు, మోతెలో 9.30 నిమిషాలకు, నడిగూడెంలో 11 గంటలకు, మునగాలలో మధ్యాహ్నం 12.30 గంటలకు, కోదాడలో 2.30 గంట లకు, చిలుకూరులో సాయంత్రం 4 గంటల కు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

నేరేడుచర్ల, నవంబర్ 15: రాష్ట్రంలో తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు అవిరెండ్ల నాగేంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. దళిత కులాల మధ్య అసమానతలు తొలగాలంటే వర్గీకరణ జరగాలన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం ఐక్యంగా పోరాడాలి

సమావేశంలో మాట్లాడుతున్న మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు

కోదాడ/కోదాడ రూరల్, నవంబర్ 15: ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ అన్నారు. సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు చేకూరి రమేష్ అధ్యక్షతన శుక్రవారం కోదాడలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగ ఉద్యోగుల రాష్ట్ర మహాసభలు విజయవంతం చేసేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బొల్లికొండ కోటయ్య, మాది గురవయ్య, ఏపూరి పర్వతాలు, పాతకోట్ల ప్రకాష్, నెమ్మాది ఉపేందర్, పిడమర్తి సైదులు, నందిగామ ఆనంద్, దున్న వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, సుధాకర్, సునీల్, అక్షపతి, వెంకటేశ్వర్లు, రంగారావు, కిరణ్‌కుమార్, బుచ్చారావు, రవి, పులి శ్రీను, ఏపూరి గురుస్వామి పాల్గొన్నారు.

డ్యాన్స్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన అఖిల

అఖిల

గరిడేపల్లి, నవంబర్ 15: ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో సిరిసిల్లలోని బాబు జగ్జీవన్ రామ్ అగ్రికల్చర్ కాలేజీలో మంగళవారం నుంచి గురువారం వరకు 9వ ఇంటర్ కాలేజీ కల్చరల్ అండ్ లిటరసీ కాంపిటీషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా గరిడేపల్లి మండలం కొండాయిగూడెం గ్రామానికి చెందిన మలికంటి అఖిల సోలో డ్యాన్స్ విభాగంలో, గ్రూప్ విభాగంలో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఆమెను అభినందించారు.

సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

● పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకట్‌రెడ్డి

మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకట్‌రెడ్డి

మేళ్లచెర్వు, నవంబర్ 15: సూర్యాపేటలో ఈ నెల 29, 30, డిసెంబర్ 1వ తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా తృతీయ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకట్‌రెడ్డి కోరారు. శుక్రవారం మేళ్లచెర్వులో నిర్వహించిన ఉమ్మడి మేళ్లచెర్వు మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశంలో మేళ్లచెర్వు, చింతలపాలెం మండలాల కార్యదర్శులు వట్టిపు సైదులు, కందుల సుందరమౌళీశ్వర్ రెడ్డి, ప్రజా సంఘాల జిల్లా నాయకుడు రేపాకుల మురళి తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : ఈ నెల 29,30వ తేదీల్లో సూర్యాపేటలో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. శుక్రవారం తుంగతుర్తిలోని వీఎన్ భవనంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, నాయకులు పల్లా సుదర్శన్, ఎల్లయ్య, ముత్తయ్య, దేవరాజ్, వెంకన్న, యాదగిరి, జానయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మోతె : ఈ నెల 29న సూర్యాపేటలోని గాంధీ పార్కులో నిర్వహించే సీపీఎం సూర్యాపేట జిల్లా తృతీయ మహాసభకు వేలాదిగా తరలిరావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మోతెలో నిర్వహించిన కార్యక్రమంలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సభకు సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందా కారత్, బీవీ రాఘవులు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి తదితరులు హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా నవంబరు 30, డిసెంబర్ 1వ తేదీల్లో 500 మంది ప్రతినిధులతో సుమంగళి ఫంక్షన్ హాల్‌లో మహాసభలు జరుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, గుంటగాని ఏసు, కిన్నెర పోతయ్య, నాగం మల్లయ్య, బానోతు లచ్చిరాం, చర్లపల్లి మల్లయ్య, జంపాల స్వరాజ్యం, దోసపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వామికి వెండి కిరీటం బహూకరణ

చింతలపాలెం, నవంబర్ 15: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌కు చెందిన బిక్కనూరి నవ్య, భద్ర జైకుమార్‌లు మల్లారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మద్విరాట్ పోతులూరి గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి వెండి కిరీటం బహూకరించారు.

డివైడర్‌ను ఢీకొట్టిన కారు

● తప్పిన ప్రమాదం

కారును క్రేన్‌తో తొలగిస్తున్న దృశ్యం

తిరుమలగిరి, నవంబర్ 15: కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టిన ఘటన శుక్రవారం తిరుమలగిరిలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. తిరుమలగిరిలోని తెలంగాణ చౌరస్తా నుంచి జనగాం రోడ్డు వైపు వెళ్తున్న కారు మల్లేశ్వరి థియేటర్ వద్ద యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

పవిత్రోత్సవాలు పరిపూర్ణం

పవిత్రోత్సవాల ముగింపు వేడుకల్లో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్ రూరల్, నవంబర్ 15: మండలంలోని బూరుగడ్డలో గల శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ముగింపు వేడుకల్లో భాగంగా ఆలయంలో ఆరాధన, సేవాకాలం, బాలభోగం, నిత్య హోమం, మహా పుర్ణాహుతి, కుంభప్రోక్షణ, అర్చన, నివేదన, మంగళ శాసనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ఈవో లక్ష్మణ్‌రావు, ధర్మకర్తలు అంజయ్య, తిపిరిశెట్టి హరీశ్, మెరిగా కవిత, వేముల నరసింహారావు, కృష్ణప్రసాద్, అర్చకుడు హరీశ్‌కుమార్ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జోనల్ స్పోర్ట్స్ మీట్

● ఓవరాల్ చాంపియన్‌గా నడిగూడెం విద్యార్థులు

బహుమతులు స్వీకరిస్తున్న నడిగూడెం విద్యార్థులు

నడిగూడెం, నవంబర్ 15: స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన పదో జోనల్ స్పోర్ట్స్ మీట్ శుక్రవారంతో ముగిసింది. నాలుగు రోజుల పాటు జరిగిన స్పోర్ట్స్ మీట్‌లో తొమ్మిది పాఠశాలల విద్యార్థులు వివిధ క్రీడల్లో పాల్గొన్నారు. ఓవరాల్ చాంపియన్‌గా నడిగూడెం విద్యార్థులు నిలిచారు. అంతేకాకుండా పలు క్రీడల్లో గెలుపొందగా విజేతలను ప్రిన్సిపాల్ సీహెచ్.వాణి, వైస్ ప్రిన్సిపాల్ ఎ.వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు.

జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికైన శివాని

పోలూరి శివాని

కోదాడ టౌన్, నవంబర్ 15: కోదాడ పట్టణానికి చెందిన పోలూరి శివాని గ్రూప్-4 పరీక్షలో ప్రతిభ చాటి ఉస్మానియా యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికయింది. డిగ్రీ పూర్తి చేసిన శివాని గత రెండేళ్లుగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతోంది. శివాని తండ్రి శ్రీనివాస్‌రెడ్డి నడిగూడెం బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా, తల్లి పద్మావతి నడిగూడెం మండలం బృందావనపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించిన శివానిని పలువురు అభినందించారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

నూతనకల్, నవంబర్ 15: ఆసరా పింఛన్లు పెంచాలనే డిమాండ్‌తో ఈ నెల 26వ తేదీన తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకుడు శ్రీశైలం పిలుపునిచ్చారు. శుక్రవారం నూతనకల్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ నెల 17 నుంచి 23 వరకు అన్ని కలెక్టరేట్ల ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని అన్నారు. సమావేశంలో సంఘం నాయకులు విఠల్ కుమార్, అనిల్, వాసుదేవ్, రాములు, లింగమల్లు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కులగణనతో బీసీలకు మేలు

● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంప్రభు

తుంగతుర్తిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

తుంగతుర్తి, నవంబర్ 15: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీని తప్పకుండా అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు అన్నారు. కులగణన జరిగితే బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్, విద్